క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు



సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీవారి ఆలయాల్లో భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా పూజలు నిర్వహించారు. వడ్డవల్లి శ్రీ రామాలయం, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారికి అయోధ్య బలరాముని అలంకారం చేసి, పూజలు చేశారు. సీతాదేవి, రాముడు, లక్ష్మణులను అలంకరించి పూజలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారిని కూర్మావతార అలంకారం చేపట్టి పూజలు జరిపారు. మహిళలు పాశురాలను పఠించారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

సత్తెనపల్లి: ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతూ యువతి మృతి చెందిన సంఘటన శనివారం గుంటూరు జీజీహెచ్ లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని క్రిస్టియన్‌పేటకు చెందిన మునపర్తి అములోద్ భవాని(21) కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ నెల 14న ఎలుకలు మందు తిని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలి తండ్రి భాస్కర్ సత్తెనపల్లి డీఎస్పీ కార్యాలయంలో హోంగార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

చోరీ ఘటనపై కేసు నమోదు

పెదకూరపాడు: పాటిబండ్ల ఎస్సీ కాలనీలోని ప్రధాన వీధిలోని చిల్లర దుకాణంలో ఇటీవల గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. కాకర్ల శంకరరావుకు చెందిన చిల్లర దుకాణంలో సెంట్రింగ్ చెక్క పెట్టేందుకు వినియోగించే రాడ్డుతో తలుపులు పగలగొట్టారు. గల్లా పెట్టెలో ఉన్న రూ. 20వేలు అపహరించారు. బాధితుడు శంకరరావు ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరిబాబు తెలిపారు. అనుమానితులు పోలీసుల అదుపులో ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

అమరావతి: శీతాకాలం రోజూ ధ్యానం చేస్తే ఒత్తిడి తగ్గుతుందని, మానసిక, శారీరక సంబంధిత కార్యకలాపాలను మెరుగుపరుస్తుందని స్థానిక ఆయుర్వేద వైద్యాధికారి ఎస్కే జైనబ్ జహా అన్నారు. స్థానిక ఆయుష్ ఆస్పత్రిలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. యోగ ఇన్‌స్ట్రక్టర్ గిరి స్వామి ఆధ్వర్యంలో గంటపాటు ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

పెదకూరపాడులో..

మన ఆలోచనలు సక్రమమైన రీతిలో ప్రతిబింబించాలంటే యోగా, ధ్యానం చేయాలని గురువు కొటికలపూడి లక్ష్మీ అన్నా రు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా పెదకూరపాడులోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ధ్యానం, యో గా శిక్షణ ఇచ్చారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో అర్జీల వెల్లువ

అచ్చంపేట: స్థానిక గ్రామ సచివాలయం-1 వద్ద శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం 72 అర్జీలు రాగా రెండింటిని అక్కడికక్కడే పరిష్కరించినట్లు తహసీల్దారు జి.శ్రీనివాసయాదవ్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వో బాలూనాయక్, మండల సర్వేయర్ ఏడుకొండలు పాల్గొన్నారు.

పెదకూరపాడులో..

రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని 75 త్యాళ్లూరు గ్రామ సచివాలయంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మునుగోడు శ్రీనివాసరావు మాట్లాడుతూ భూ సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ మీసాలు దానియేలు, రైతు నాయకులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



సత్తెనపల్లి: క్రీస్తు మార్గం అనుసరణీయమని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి అన్నారు. పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో వార్డు సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వేడుకలకు వార్డు సచివాలయ ఫెడరేషన్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు సందెపోగు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పార్థసారథి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు సునీత, రిజ్వానా, సచివాలయ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి. రవిచంద్ర పాల్గొన్నారు.

పొరుగు వారిని ప్రేమించడమే నిజమైన క్రిస్మస్

శాంతి, సమాధానాలతో జీవిస్తూ పొరుగు వారిని ప్రేమించడమే నిజమైన క్రిస్మస్ అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.రవి అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణం లోని ఎ.బి.ఎం కాంపౌండ్‌లో మూడు అర్బన్ పీహెచ్‌సీల పరిధిలో సిబ్బంది శనివారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ కేకను కట్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ వైద్యాధికారిణి డాక్టర్ పద్మావతి, జిల్లా అధికారి హనుమాన్ నాయక్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ ఆసియా మహమ్మద్ అలీ, పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ అనూష, మార్కెట్ యార్డ్ వైద్యాధికారి డాక్టర్ ధర్మ సింగ్ శాస్త్రి, సంఘ కాపరి ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

జననేత జన్మదినం ...

జగమంతా సంబరం

- వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కటింగ్
- ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ
- పరివర్తన మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో పండ్లు పంపిణీ
- ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో అన్నసంతర్పణ



పట్టణంలోని పరివర్తన ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన నాయకులు



పట్టణంలోని ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం



కానెగండ్లలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నేతలు



పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సత్తెనపల్లి: పరిపాలనాదక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జగమంతా జరుపుకున్నారని వైఎస్సార్ సీపీ నేతలు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏరియా వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పరివర్తన చెవిటి, మూగ, మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యావ్యవస్థకు జగనన్న పెద్దపీట వేశారని కొనియాడారు. కానీ నేడు ఆ పరిస్థితులు లేవని, ప్రస్తుత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, పక్కాల సూరిబాబు, చల్లంచర్ల సాంబశివ రావు, షేక్ నాగూర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావునాయక్, రాయపాటి పురుషోత్తమరావు, కళ్లం విజయభాస్కరరెడ్డి, పెండెం బాబూరావు, చిలుకా జైపాల్, షేక్ మౌలాలి, నల్లబోతు శివన్నారాయణ, తోట లక్ష్మీనారాయణ, ఇనుకొల్లు దేశిబాబు, అచ్యుత శివ ప్రసాద్, గుజ్జర్లపూడి సతీష్, బండి మల్లికార్జునరెడ్డి, షేక్ జానీ, రేపూడి రవితేజ, ఉల్లంఘుల ప్రసాద్ బాబు, వల్లెం నరసింహారావు, సాయి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరణ వృద్ధాశ్రమంలో అన్నసంతర్పణ

రాష్ట్రంలోని పేదలకు పలు సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చి ప్రజారంజకంగా పాలించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి భవిష్యత్తులో ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు పక్కాల సూరిబాబు అన్నారు. మాజీ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామానికి చెందిన ఆ పార్టీ నాయకులు బయ్యవరపు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం అన్నసంతర్పణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సూరిబాబు మాట్లాడుతూ సంక్షేమంతో పాటు సమాంతరంగా అభివృద్ధి కూడా జరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నాయకులు తోట లక్ష్మీనారాయణ, అన్నదాసు రాఘవ, ఇనుకొల్లు దేశిబాబు, ఇందూరి అంజిరెడ్డి, సూరె నర్సిరెడ్డి, అన్నెం శ్రీనివాసరెడ్డి, అన్నదాసు శ్రీహరి, గంపల వేదాద్రి, బూతుకూరి లక్ష్మారెడ్డి, ఇనుకొల్లు నరేంద్ర, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా వేడుకలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు పెదకూరపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. పెదకూరపాడులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి యువత కేక్ కట్ చేశారు. పెదకూరపాడులోని వైఎస్సార్ విగ్రహాల వద్ద పార్టీ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. లగడపాడులోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు. కనెగండ్ల, లింగంగుంట్ల, పాడపాడు, బుసాపురం గ్రామాల్లో కేకులు కట్ చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. 75 తాళ్లూరు, పాటిబండ్ల, చిన్న మక్కెన గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో అర్ధరాత్రి 12 గంటల సమయంలో భారీ బాణాసంచాలను పేల్చారు. ఆయా కార్యక్రమాల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

> **లగడపాడులో అన్నదానం**
>
> పెదకూరపాడు: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండలంలోని లగడపాడు, పెదకూరపాడు, 75 తాళ్లూరు గ్రామాల్లో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. లగడపాడులో వైఎస్సార్ సీపీ నేత బత్తుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ అన్నదానాన్ని వైఎస్సార్ విగ్రహం వద్ద చేపట్టారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పెదకూరపాడులో రాత్రి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. 75 తాళ్లూరులో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిన్నంటిన సంబరాలు

ముప్పాళ్ల: మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం దగ్గరున్న వైఎస్సార్ విగ్రహం వద్ద జన్మదిన కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ఎం.జె.ఎం రామలింగారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఇందూరి నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, కుందురువారిపాలెం సర్పంచ్ చయికం వెంకటప్పారెడ్డి, పార్టీ నాయకులు షేక్ రహంతుల్లా, అన్నపురెడ్డి సాయిరెడ్డి, వనమాల బ్రహ్మారెడ్డి, కిక్కురు రామిరెడ్డి, కారుమూరి కృష్ణారెడ్డి, కానాల పుల్లారెడ్డి, ఇంటూరి వీరయ్య, ఎస్.కె.ఖాశీం, వీరారెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ గంజి శ్రీనివాసరావు, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అప్పయ్య పాల్గొన్నారు. మండలంలోని దమ్మాలపాడు, కుందురువారిపాలెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకులు యర్రం పున్నారెడ్డి, ఏ.శివారెడ్డి, కె. శివారెడ్డి, సీహెచ్. వీరారెడ్డి, ఏ.రామిరెడ్డి, ఎం.ప్రకాశరెడ్డి, శ్రీనివాసరెడ్డి, టి.నాగరాజు పాల్గొన్నారు.

నకరికల్లు: ప్రజల కష్టాలెరిగిన ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు చేరనివ్వడం లేదని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకను స్థానిక పార్టీకార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌లను కట్ చేసి నేతలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యాదీవెన, రైతుభరోసా, పంట బీమా తదితర గొప్పగొప్ప పథకాలను కూటమి ప్రభుత్వం నీరుగార్చుతుందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ సంయుక్త కార్యదర్శి వనిపెంట వీరారెడ్డి, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీబాషా, ఎంపీటీసీ సభ్యులు అంజిరెడ్డి, కోటిరెడ్డి, బాపతు శ్రీనివాసరెడ్డి, వర్ల ఇర్మియా, యూత్ అధ్యక్షుడు గుత్తికొండ నన్నేసా, కోనంకి ఆదినారాయణ, పరసా సాంబయ్య, కావేటి రామారావు, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, రుసుం శ్రీనివాసరావు, పాశం పాపిరెడ్డి, మురికిపూడి నాగేశ్వరరావు, మద్దం సురేష్, దేవరశెట్టి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి సాంబయ్య, దొండేటి కోటిరెడ్డి, సలీల్, బాజీ, అవుదూరి అంజిరెడ్డి, సక్రూనాయక్, బండి వరప్రసాద్, ఎర్రమాఖు, నకరికంటి కరిముల్లా, కోవూరి సాంబయ్య, దమ్మవళం జాలయ్య, మద్దాల శ్రీను, వీరబ్రహ్మం, నాగిరెడ్డి, పలుగ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

> **మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో వేడుకలు**
>
> పెదకూరపాడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గుంటూరులోని కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన కార్యకర్తల, నాయకులుతో కలసి కేక్ కట్ చేశారు. నంబూరు శంకరరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వై.ఎస్. జగన్ ఎంతో కృషి చేశారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని తెలిపారు. మరెన్నో పుట్టిన రోజులు జరుపుకుని, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన వేడుకలు

రాజుపాలెం: మండలంలోని ప్రతి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రెడ్డిగూడెంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సునీత, మాజీ మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకల కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గణపవరంలో మర్రి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌ను కట్‌చేశారు. కొండమోడు సమీపంలోని వర్మకాలనీలో గల అంబేడ్కర్ అనాథ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అన్నదానం చేపట్టారు.ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావుకు దేవరంపాడు సర్పంచ్ ప్రత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావు రూ.5వేలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, సర్పంచ్‌లు బొలమాల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు బండి కోటినాగిరెడ్డి, గన్నుపల్లి బుల్లిబాబు, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పారపాడు గురవయ్య, గాలి శ్రీనివాసరావు, అరుద్ర శ్రీను,ఎస్కే బాషా, ఎస్కే సైదా పాల్గొన్నారు.

జగనన్న పడిలేచే కెరటం

అమరావతి: రాష్ట్రప్రజల కష్టాల తీర్చటానికి జననేత జగనన్న పడిలేచేచిన కెరటంలా వచ్చి పేద ప్రజలను ఆదుకుంటారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు అన్నారు. శనివారం స్థానిక గంటలమ్మ చెట్టు సెంటర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, పేదకు అన్నదానం చేశారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంగిశెట్టి కోటేశ్వరరావు, ఆలా లక్ష్మీనారాయణ, షేక్ హఫీ, నాయుడు రాంబాబు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, వీరరాఘవయ్య, అలపాటి వీరయ్య, కొండవీటి కోటేశ్వరరావు, గుబ్బా కృష్ణయ్య, తోకల సూరిబాబు, శేషారావు, మాగులూరి సురేష్ ,వెంపా వాసు, వెంపా శ్రీను, సింగమనేని నరసయ్య, పుట్టి కోటయ్య, పెరుమాళ్ల ఏడుకొండలు, పలుకూరి రోశిబాబు, నర్సిరెడ్డి, సైదారెడ్డి, ప్రేమ్‌కుమార్, బంకా బాబు, షేక్ మస్తాన్ షరీఫ్, పాపారావు, ఆదాం, అల్లాబక్షు పాల్గొన్నారు.

ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు

క్రోసూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన రెడ్డి జన్మదిన వేడుకలు క్రోసూరు లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కోటయ్య, కోటిరెడ్డి, అప్పిరెడ్డి, జెడ్పీటీసీ గఫూర్, ఖాదర్ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో దుగ్గి కొండలు, వెలది అప్పారావు, పాశం శ్రీనివాసరెడి, వేణుగోపాలరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దొడ్లేరులో వేడుకలు

క్రోసూరు(అచ్చంపేట): మండలంలోని దొడ్లేరులో మాజీ సీఎం జగన్‌మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ ముక్కు గోపి, మస్తాన్‌రెడ్డి, కాశిరెడ్డి, వెంకటరెడ్డి, అల్లా, కంభంపాటి మాణిక్యారావు, శేషు, సుబ్బారావు, డేవిడ్ పాల్గొన్నారు.

సందడిగా వేడుకలు

అచ్చంపేట: స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస జగన్‌మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు శనివారం ఉత్సాహంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నాయకులు ముందుగా డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జగన్‌మోహనరెడ్డి జన్మదినోత్సవ కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, సొసైటీ మాజీ చైర్మన్ తుమ్మా చిన్నపరెడ్డి, వ్యవసాయ యూనివర్శిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, మాజీ ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, సర్పంచ్ కంభాల వీరబాబు, మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాసరెడ్డి, మైనార్టీ మండల సెల్ కన్వీనర్ షేక్ బీరువాలజాని, షేక్ కమల్ సైదా, సర్పంచ్ షేక్ జానీ, పార్టీ టౌన్ కన్వీనర్ షేక్ సమరం, సందెపోగు పున్నారావు, సందెపోగు లక్ష్మణబాబు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ తిమోతి, ఆలా శ్రీనివాసరావు, షేక్ సుభాని, నల్లపాటి సూర్యనారాయణ, రొతు గోపి పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి జగన్‌కే సాధ్యం

క్రోసూరు(అచ్చంపేట): సంక్షేమాభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికే సాధ్యపడుతుందని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గుంటూరులోని తన క్యాంప్ కార్యాలయంలో క్రోసూరు వైఎస్సార్ సీపీ నాయకుల సమక్షంలో ఆయన కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ఔదార్యంతోనే పెదకూరపాడు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనుల్ని చేపట్టినట్లు తెలిపారు. నూతన సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో అండగా ఉంటానని తెలిపారు. ఎంపీపీ పెరుమాళ్లపల్లి కోటయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, పార్టీ మండల అధ్యక్షులు వెలది అప్పారావు, గ్రామ అధ్యక్షులు షేక్ అబ్దుల్‌ఖాదర్, అనుముల కోటిరెడ్డి, జేసీ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కాలపల్లి సాంబిరెడ్డి, దొడ్లేరు ఎంపీటీసీ కంభంపాటి నాగయ్య, పీసపాడు సర్పంచ్ రాజు, దుగ్గి చినబాబు, చిలకా దానయ్య, చిరంజీవి, మేదర రోశయ్య పాల్గొన్నారు.

బృగుబండలో వేడుకలు

సత్తెనపల్లి: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సత్తెనపల్లి మండలం బృగుబండలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను కొనియాడారు. వైఎస్సార్ సీపీ నాయకుడు ఇనుకొల్లు దేశిబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అన్నదాసు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గందు పద్మావతి, నాయకులు అంబటి పద్మ నాగేశ్వరరావు, బొజ్జ శంకర్ ఉన్నారు.

జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



బెల్లంకొండలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బెల్లంకొండ: మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని బెల్లంకొండ, పాపాయపాలెం, నాగిరెడ్డిపాలెం, వన్నాయపాలెం, చంద్రాజుపాలెం, మన్నెసుల్తాన్‌పాలెం, నందిరాజుపాలెం గ్రామాలలో నాయకులు కేక్ కట్ చేశారు. బెల్లంకొండలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ బూదాటి మరియదాసు, మాజీ ఎంపీపీ బద్దూరి చంద్రారెడ్డి, మర్రి ప్రసాదరెడ్డి, షేక్ మౌలాలి, కారుమూరి భద్రయ్య, బడా బచ్చా, దరియా, పత్తి శ్రీనివాసరావు, శేషిరెడ్డి, కె.శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు మర్రి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ చిమటా సైదయ్య, బ్రహ్మారెడ్డి, రఫీ, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



ముప్పాళ్లలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



లగడపాడులో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నేత బత్తుల కోటేశ్వరరావు



నకరికల్లులో కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, నాయకులు



కుంకలగుంటలో కేక్ కట్‌చేస్తున్న పార్టీ సంయుక్త కార్యదర్శి వనిపెంట వీరారెడ్డి, కార్యకర్తలు



బృగుబండలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జన్మదిన వేడుకల కేక్ కట్ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



గంటలమ్మ చెట్టు సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కోటయ్య, జెడ్పీటీసీ గఫూర్, ఖాదర్, కోటిరెడ్డి, అప్పిరెడ్డి తదితరులు



దొడ్లేరులో కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



అచ్చంపేటలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

లింగ వివక్షను విడనాడాలి

బెల్లంకొండ: సమాజంలో లింగ వివక్షతను ప్రతి ఒక్కరూ విడనాడాలని, నిర్మూలనకు అందరూ సహకరించాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో విద్యార్థులతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మండల టీం లీడ్ పవన్ కుమార్, ఉపాధ్యాయులు శంకర్‌రావు, పెద సింగ్, సైదయ్య, మల్లీశ్వరి, మౌనిక, అనంతలక్ష్మి, అంజలి, స్వప్న, వాణి పాల్గొన్నారు.

గణితంతో మెదడుకు చురుకుదనం

సత్తెనపల్లి: విద్యార్థులందరూ గణితంపై చిన్నప్పటి నుంచే ఆసక్తిని కనపర్చినట్లయితే మెదడు చురుకుగా పనిచేయటమే కాకుండా భవిష్యత్తు బాగుంటుందని 31వ వార్డ్ కౌన్సిలర్ తురక మేరీగ్రేస్ అన్నారు.గణిత మేధావి శ్రీ రామానుజన్ జయంతి వేడుకలు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 31వ వార్డ్ అంబేడ్కర్ కాలనీ ఎలిమెంటరీ పాఠశాలలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లంచర్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయులు సాల్మన్‌ను సన్మానించారు. ముందుగా శ్రీ రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. 4 ,5 తరగతి విద్యార్థులకు లెక్కల పుస్తకాలను పంపిణీ చేశారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, విద్యా కమిటీ చైర్మన్ రాజు, టీచర్ మస్తాన్, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ పాల్గొన్నారు.

కలియుగంలో అన్నదానమే మోక్షానికి మార్గం

పెదకూరపాడు: కలియుగంలో అన్నదానం మోక్షానికి మార్గమని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడుకు చెందిన నాదెండ్ల తులసమ్మ గృహంలో జరిగిన శుభకార్యంలో మిగిలిన ఆహారాన్ని శుక్రవారం రాత్రి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ వృథా ఖర్చులు పెట్టే బదులు మానవత్వంతో నిరుపేదలకు నిస్సహాయులకు అండగా నిలవాలని కోరారు. యువజన సంఘం నాయకుడు గుడిపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆహారాన్ని వృథా చేయవద్దని, మిగిలితే 888677 7767, 9848977677 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. జన చైతన్య సమితి ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు, గోగులపాటి దాసు, దాసరి విజయ్ బెన్ని బాబు, సయ్యద్ ఖాసిం బాషా పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ

సత్తెనపల్లి: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని సత్తెనపల్లి ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఏవో శ్రీనివాసరావు, విస్తరణాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బందితో కలిసి ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు.